




Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్








అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 310 | గురువారం 28 మే 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




12 ఏళ్ల తర్వాత మోడీతో

## సీఎం విజయ్ భేటీ

- నెదర్లాండ్స్ నుంచి రాగి ఫలకాలను తీసుకువచ్చినందుకు మోదీకి విజయ్ థ్యాంక్స్
- కర్ణాటకకు మేకెదాటు ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వకూడదని విజ్ఞప్తి
- ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలన్న సీఎం

2



సీబీఎస్ఈ ఫలితాలపై

## రాహుల్ ఫైర్

- జ్యుడీషియల్ విచారణకు డిమాండ్
- విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన
- కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు

2

# 'సర్'తో జాగ్రత్త !

- టీడీపీ నేతలకు, కార్యకర్తలకు చంద్రబాబు హెచ్చరిక
- 'స్థానిక' ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపు
- హైబ్రిడ్ మోడ్‌లో ప్రారంభమైన మహానాడు

అమరావతి - సూర్య వాస్తవం

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -సర్) పట్ల పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టిడిపి మహానాడు-2026 హైబ్రిడ్ మోడ్‌లో బుధవారం ప్రారంభమైంది. టిడిపి కార్యాలయంలో వేదిక ఏర్పాటు చేయగా రాష్ట్రవ్యాప్తంగా 1874 క్లస్టర్లలో ఏర్పాటు చేసిన స్క్రీన్ల ద్వారా వర్చువల్‌గా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రారంభోపన్యాసం చేసిన చంద్రబాబు సర్ ప్రక్రియలో భాగంగా ఓట్ల నమోదు విషయంలో లీడర్లు, కేడర్ జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. అదే సమయంలో స్థానిక ఎన్నికల కోసం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏ ఎన్నికలైనా గెలుపే ప్రజాభిప్రాయానికి కొలమానం అన్నారు. మిత్ర పక్షాలతో సఖ్యతగా, సమన్వయంతో ముందుకు వెళ్లామని, 2024 ఎన్నికల్లో సాధించిన విజయం మళ్లీ రిపీట్ అయ్యేలా అందరం సమేకం





కావాలన్నారు. తాము ఏ పాలసీ చేసినా అది యువత కోసమే చేస్తున్నామని చెప్పారు. జెన్ జీ, జెన్ అల్ఫా, ఆలోచనలకు అనుగుణంగా విధానాలు రూపొందించి అవకాశాలు కల్పించి సహకారం అందిస్తామన్నారు. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, తద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఆకాశమే హద్దుగా యువత రాష్ట్రంలోని అవకాశాలు వినియోగించుకోవాలని తెలిపారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళ్తున్నామని అన్నారు. మహిళల సాధికారత, రాష్ట్రానికి పెట్టుబడులు -- యువతకు అవకాశాలు, ప్రతీ ఎకరానికి సాగునీరు, అద్భుత రాజధానిగా అమరావతి నిర్మాణం, పేదవారికి సైతం అత్యుత్తమ వైద్యం, అందరికీ చదువు, అసమానతలు రూపుమాపడం, స్వర్ణాంధ్రను సాధించడమే టిడిపి లక్ష్యమన్నారు.

మొన్నటి విజయంలో మహిళలదే కీలక పాత్ర అని, ప్రజా క్షేత్రంలో పోరాడి పార్టీని గెలిపించారని చెప్పారు. అందుకే ఈ మహానాడును ఆడబిడ్డలకు

- మిగతా 2లో..



## రాజస్థాన్ భద్రతపై సమీక్ష

- బీకానేర్‌లో అమిత్ షా సమావేశం
- సరిహద్దు భద్రతపై కీలక చర్చలు
- చొరబాట్లు, మాదకద్రవ్యాలపై ఫోకస్
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

2



## సిద్ధరామయ్య చేతికి కులగణన నివేదిక..

- కర్ణాటక రాజకీయాల్లో ప్రకంపనలు
- సీఎంకు కులగణన నివేదికను సమర్పించిన వెనుకబడిన తరగతుల కమిషన్
- లీకైన వివరాల ప్రకారం రాష్ట్రంలో ముస్లిం జనాభానే అత్యధికం
- వీరశైవ లింగాయత్, ఒక్కలిగ వర్గాల కంటే ముస్లింల జనాభా ఎక్కువని వెల్లడి
- రిజర్వేషన్ల విధానంపై ఈ నివేదిక ప్రభావం చూపనున్నట్లు అంచనా

2



## త్రిభాషా సూత్రం..

- కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు సుప్రీంకోర్టు నోటీసులు
- జులై 1 నుంచి 9, 10వ తరగతి విద్యార్థులకు త్రిభాషా సూత్రం
- త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్
- రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని కేంద్రానికి నోటీసులు

2



## ఇంధన ధరలతో ఎయిరిండియా కోత

- దేశీయ సర్వీసుల తగ్గింపుకు నిర్ణయం
- జూలై, ఆగస్టులో ప్రభావం
- ప్రయాణికులకు ప్రత్యామ్నాయ సౌకర్యాలు

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా విమాన ఇంధన ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ఎయిరిండియా కీలక నిర్ణయం

- మిగతా 2లో..

# గ్రామాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ లక్ష్యం

- భారత్‌నెట్ అమలుపై సీఎం సమీక్ష
- కేంద్ర మంత్రితో వీడియో కాన్ఫరెన్స్
- టీ-ఫైబర్ విస్తరణకు చర్యలు

హైదరాబాద్ - సూర్య వాస్తవం

తెలంగాణ గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ అందించే లక్ష్యంతో అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా దృష్టికి పలు కీలక అంశాలను తీసుకెళ్లారు. ఈ ప్రోగ్రామ్‌కు సంబంధించిన ఒప్పందాన్ని త్వరగా కుదుర్చుకోవడంతో పాటు పెండింగ్



నిధులను విడుదల చేయాలని కోరారు. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ కింద తెలంగాణలో టీ-ఫైబర్ ప్రాజెక్టు అమలుపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తో చర్చించారు. మండలం నుంచి గ్రామ పంచాయతీ వరకు రింగ్ నెట్‌వర్క్ వ్యవస్థలను డిజిటల్ భారత్ నిధికి

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## చంద్రబాబును ఎదుర్కోవాలి.. - వైఎస్ జగన్

3

## ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు రాజ్యసభ సీటు?

# 12 ఏళ్ల తర్వాత మోడీతో సీఎం విజయ్ భేటీ

**- నెదర్లాండ్స్ నుంచి రాగి ఫలకాలను తీసుకువచ్చినందుకు మోదీకి విజయ్ థ్యాంక్స్**

**- కర్ణాటకకు మేకెదాటు ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వకూడదని విజ్ఞప్తి**

**- ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలన్న సీఎం**

హైదరాబాద్ - సూర్య వాస్తవం

ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ సమావేశం ముగిసింది. 12 ఏళ్లలో ఇదే తొలిసారిగా మోదీని స్టాలిన్ కలవడం విశేషం. ఈ భేటీలో రాష్ట్రానికి అవసరమైన అభివృద్ధి పనులపై ఇరువురూ చర్చించినట్లు సమాచారం. అనంతరం విజయ్ పలువురు కేంద్ర మంత్రులను, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను కూడా కలిసే అవకాశం ఉంది.

# సీబీఎస్ఈ ఫలితాలపై రాహుల్ ఫైర్

**- జ్యుడీషియల్ విచారణకు డిమాండ్**

**- విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన**

**- కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

సీబీఎస్ఈ పరీక్షా ఫలితాల్లో భారీ అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ అంశంపై స్వతంత్ర జ్యుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బుధవారం ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన, ఫలితాల్లో జరిగిన తప్పుల కారణంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని పేర్కొన్నారు. సీబీఎస్ఈ ఫలితాల్లో జరిగిన తప్పులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయని రాహుల్ గాంధీ అన్నారు. చాలా మంది విద్యార్థులకు తప్పుడు మార్కులు రావడం తీవ్ర అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ అంశంపై జవాబుదారీగా వ్యవహరించడం లేదని రాహుల్ విమర్శించారు. సీబీఎస్ఈ ఫలితాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరగాల్సిందేనని అన్నారు. వేగంగా విచారణ పూర్తి చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని సూచించారు.

పరీక్షా పత్రాల మూల్యాంకనం నిర్వహించిన 'సీవోఈఎంపీటీ' సంస్థపై కూడా రాహుల్ ఆరోపణలు చేశారు. గతంలో తెలంగాణలో 'గ్లోబ్ ఎరేనా' పేరుతో ఈ సంస్థ పరీక్షల మూల్యాంకనం నిర్వహించిందని పేర్కొన్నారు. ఫలితాల ప్రక్రియలో పారదర్శకతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఇలాంటి నిర్లక్ష్య వైఖరి ప్రమాదకరమని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఫలితాల్లో జరిగిన పొరపాట్ల వల్ల విద్యార్థులు మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీబీఎస్ఈ ఫలితాలపై ఇప్పటికే పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కుల విషయంలో లోపాలు ఉన్నాయని ఆరోపిస్తూ వివరణ కోరుతున్నారు. ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసింది.

# 'సర్'తో జాగ్రత్త

(మొదటిపేజీ తరువాయి)



అంకితం చేసేలా మహిళా మహనాడుగా ప్రకటిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం తనను కూడా అక్రమంగా జైల్లో పెట్టిందని, లోకేష్ యువగళాన్ని అడ్డుకోవడంతో పాటు ఎంతోమంది పార్టీ నేతలు, కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెట్టి అరెస్టు చేశారని వివరించారు. వైసిపికి రాజధానిపై ఓ విజన్ లేదని, విషం కక్కడమే తెలుసునని విమర్శించారు. విశాఖలో రైల్వే జోన్ కోసం 52 ఎకరాల భూమిని కూడా గత ప్రభుత్వం ఇవ్వలేకపోయిందని ఆరోపించారు.తాము అధికారంలోకి వచ్చాకే విశాఖ రైల్వే జోన్ సాధించామని, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను తిరిగి నిలబెట్టామన్నారు. మహానాడు ఓ పసుపు పండుగ అని, ప్రజలకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చే ఓ వేదిక అని తెలిపారు. నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం టిడిపి అని అన్నారు. ఇక్కడ చదువుకున్న, శిక్షణ పొందిన నాయకులే అన్ని చోట్లా రాణిస్తున్నారని తెలిపారు. సోషల్ రీ ఇంజినీరింగ్, అందరికీ అవకాశాలు కల్పించటమే పార్టీ లక్ష్యమన్నారు. ఎవరూ ఇగోలకు వెళ్లొద్దని, ప్రతీ నేతా జనంతో కార్యకర్తలతో మమేకం కావాలని తెలిపారు. అంతకుముందు మహానాడు ప్రారంభం సూచికగా కార్యాలయం వద్ద ఉన్న టిడిపి జెండాను ఆ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులతో కలిసి చంద్రబాబు ఆవిష్కరించి అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళలర్పించారు.



# సిద్ధరామయ్య చేతికి కులగణన నివేదిక..

బెంగళూరు - సూర్య వాస్తవం

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేడు (గురువారం) రాజీనామా చేస్తారనే ఊహాగానాలు ముమ్మరంగా సాగుతున్న వేళ, రాష్ట్ర రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేయగల కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎంతోకాలంగా వివాదాస్పదంగా ఉన్న 'కుల గణన' నివేదికను సిద్ధరామయ్య బుధవారం అధికారికంగా స్వీకరించారు. కర్ణాటక రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ రూపొందించిన 'సామాజిక, విద్యా సర్వే నివేదిక'ను విధాన సౌధలోని సీఎం కార్యాలయంలో కమిషన్ చైర్మన్ మధుసూదన్ ఆర్.నాయక్ ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శివరాజ్ తంగడగి, హెచ్.సి. మహదేవప్ప, సతీశ్ జార్కిహోళి, ఎన్. చలువరాయస్వామి తదితరులు పాల్గొన్నారు. 300 పేజీల ఈ నివేదికను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా రూపొందించామని కమిషన్ చైర్మన్ తెలిపారు. అయితే, నివేదికలోని వివరాలను ఇప్పుడే వెల్లడించలేమని ఆయన స్పష్టం చేశారు.

**లీకైన వివరాలతో సంచలనం**

నివేదిక అధికారికంగా బయటకు రాకముందే, కొన్ని కీలక వివరాలు విశ్వసనీయ వర్గాల ద్వారా లీకయ్యాయి.

ఈ సమాచారం ప్రకారం కర్ణాటక జనాభాలో ముస్లింలు 14 శాతంతో (75-80 లక్షలు) అతిపెద్ద సామాజిక వర్గంగా నిలిచారు. ఆ తర్వాత వీరశైవ-లింగాయత్‌లు 11 శాతం (60-65 లక్షలు), ఒక్కలిగలు 10 శాతం (55-60 లక్షలు), కురుబలు 8 శాతంతో (40-45 లక్షలు) తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నివేదికను ప్రభుత్వం త్వరలోనే ఆమోదిస్తుందని ఆశిస్తున్నట్లు కమిషన్ పేర్కొంది. రాబోయే రోజుల్లో ఈ నివేదిక కర్ణాటక రిజర్వేషన్ల విధానంలో, రాజకీయ సమీకరణాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తుందోనన్న ఉత్కంఠ నెలకొంది.



# రాజస్థాన్ భద్రతపై సమీక్ష

**- బీకానేర్‌లో అమిత్ షా సమావేశం**

**- సరిహద్దు భద్రతపై కీలక చర్చలు**

**- చొరబాట్లు, మాదకద్రవ్యాలపై ఫోకస్**

**- కేంద్ర హోంమంత్రి అమిత్ షా**

బీకానేర్ - సూర్య వాస్తవం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజస్థాన్‌లోని బీకానేర్‌లో భద్రతా సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ సరిహద్దుల వద్ద భద్రతను మరింత బలోపేతం చేసే దిశగాకీలక చర్చలు జరిపారు. సరిహద్దు జిల్లాల్లో సమగ్ర భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. దేశ సరిహద్దుల భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో 360 డిగ్రీల భద్రతా వ్యవస్థను అమలు చేయాలని అమిత్ షా పేర్కొన్నారు. ఇందులో ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వం, భద్రతా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేసి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. దేశంలోకి చొరబాట్లు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సరిహద్దు ఆక్రమణలు, ఉగ్రవాద నిధుల సరఫరా, అంతర్జాతీయ నేరాలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం సరిహద్దు భద్రతా దళం, కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్ని విభాగాలు సమాచారాన్ని పరస్పరం పంచుకుంటూ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలని సమావేశంలో చర్చించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పర్యవేక్షణ వ్యవస్థను మెరుగుపరచాలని నిర్ణయించారు. సరిహద్దు ప్రాంత ప్రజల భాగస్వామ్యంతో భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అభిప్రాయపడ్డారు. రాజస్థాన్ అంతర్జాతీయ సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులపై అధికారులతో అమిత్ షా సమగ్ర సమీక్ష నిర్వహించారు. భద్రతా సంస్థలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాల నిర్మూలనకు సమగ్ర వ్యూహంతో ముందుకు సాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు.

# గ్రామాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

బదిలీ చేసే అంశంపై స్పష్టమైన విధానం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి నాణ్యమైన హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే లక్ష్యంపై విస్తృతంగా చర్చించారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని జ్యోతిరాదిత్య సింధియా హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రయోజన సంస్థను ఏర్పాటు చేసి కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకునే ప్రతిపాదనను కూడా వెల్లడించింది. రాష్ట్రంలో ఏకీకృత డిజిటల్ విధానంతో టీ-ఫైబర్ నెట్‌వర్క్‌ను విస్తరించి ప్రతి గ్రామ పంచాయతీని రింగ్ ఆర్కిటెక్చర్ విధానంలో అనుసంధానించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఒక మార్గంలో అంతరాయం ఏర్పడినా ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సేవలు కొనసాగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు నిరంతర బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు.

ఈ కార్యక్రమంలో తొలి దశలో నెట్‌వర్క్ దెబ్బతిన్న ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లోని 3,089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ పునరుద్ధరించనున్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆధునిక ఫైబర్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలకు కూడా పట్టణాల స్థాయి సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కె. రామకృష్ణా రావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ డి. అనుదీప్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డిజిటల్ తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# త్రిభాషా సూత్రం..

**- కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు సుప్రీంకోర్టు నోటీసులు**

**- జులై 1 నుంచి 9, 10వ తరగతి విద్యార్థులకు త్రిభాషా సూత్రం**

**- త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్**

**- రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని కేంద్రానికి నోటీసులు**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం



ఎన్సీఈఆర్టీలో త్రిభాషా సూత్రానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్ఈ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. భాష అనేది ఛాయిస్ అని, దీనిని బలవంతంగా రుద్దలేమని కపిల్ సిబాల్ అన్నారు. ఈ వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను జులై రెండోవారానికి వాయిదా వేసింది. త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి సీబీఎస్ఈ లాజిస్టికల్ సంసిద్ధతపై నివేదిక సమర్పించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీని ఆదేశించింది. మరోవైపు, ఎనిమిదో తరగతి ఎన్సీఈఆర్టీ పుస్తకంలో న్యాయవ్యవస్థను కించపరిచేలా అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2026-27 విద్యా సంవత్సరంలో 9, 10వ తరగతి విద్యార్థులు రెండు జాతీయ భాషలతో పాటు మొత్తం మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సీబీఎస్ఈ పేర్కొంది. విదేశీ భాషను చదవాలనుకునే విద్యార్థులు తృతీయ భాషగా దానిని ఎంపిక చేసుకోవచ్చని పేర్కొంది.

# ఇంధన ధరలతో ఎయిరిండియా కోత

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుంది. ఇప్పటికే అంతర్జాతీయ సర్వీసులను కుదించిన సంస్థ ఇప్పుడు దేశీయ విమాన సర్వీసులను కూడా తగ్గించుకోవాలని నిర్ణయించింది. పెరుగుతున్న జెట్ ఇంధన ధరల ప్రభావంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు విమానయాన వర్గాలు వెల్లడించాయి. ఇరాన్ సంక్షోభం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో విమాన ఇంధన ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ ప్రభావం విమానయాన రంగంపై తీవ్రంగా పడుతోందని పేర్కొన్నారు. నిర్వహణ ఖర్చులు పెరుగుతుండటంతో ఎయిరిండియా వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా దేశీయ సర్వీసుల ఫ్రీక్వెన్సీ తగ్గించే దిశగా అడుగులు వేస్తోంది. జూలై, ఆగస్టు నెలల్లో దేశీయ విమాన సర్వీసులను 15 నుంచి 20 శాతం వరకు తగ్గించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే కొన్ని రూట్లను పూర్తిగా రద్దు చేయకుండా కేవలం విమానాల సంఖ్యను మాత్రమే తగ్గించాలని సంస్థ భావిస్తోంది. ప్రయాణికుల డిమాండ్, మార్కెట్ పరిస్థితులను పరిశీలిస్తూ మార్పులు అమలు చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ మార్పులపై స్పందించిన ఎయిరిండియా ప్రతినిధులు, ఇంధన ధరల ప్రభావం వల్లే కొన్ని రూట్లలో సర్వీసులను తాత్కాలికంగా క్రమబద్ధీకరిస్తున్నామని స్పష్టం చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్న తర్వాత మళ్లీ పాత షెడ్యూల్ ప్రకారం విమానాలను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. షెడ్యూల్ మార్పుల వల్ల ఇబ్బంది పడే ప్రయాణికులకు పూర్తి సహాయం అందిస్తామని సంస్థ హామీ ఇచ్చింది. ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న వారికి ప్రత్యామ్నాయ విమానాల్లో సీట్లు కల్పించడం, అదనపు రుసుము లేకుండా ప్రయాణ తేదీలు మార్చుకునే అవకాశం ఇవ్వడం, అవసరమైతే పూర్తి రిఫండ్ అందించడం వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపింది. రాబోయే రెండు నెలల్లో ప్రయాణాలు ప్లాన్ చేసుకున్న వారు ముందుగానే ఫ్లైట్ షెడ్యూల్స్ తనిఖీ చేసుకోవాలని విమానయాన నిపుణులు సూచిస్తున్నారు. అంతర్జాతీయ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారితే విమానయాన రంగంపై ప్రభావం ఇంకా పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇంధన ధరల పెరుగుదలతో విమాన టికెట్ ధరలపై కూడా ప్రభావం పడే అవకాశముందని చెబుతున్నారు.

## సంపాదకీయం

# ఆకలి లేని ప్రపంచం సాధ్యమేనా?

- అభివృద్ధి మధ్య పెరుగుతున్న ఆహార అసమానతలు
- ఒకవైపు వృథా.. మరోవైపు ఆకలి కేకలు
- మానవత్వానికి సవాల్‌గా మారుతున్న సమస్య



ప్రపంచం సాంకేతికంగా ఎన్నో అద్భుత విజయాలు సాధిస్తోంది. అంతరిక్ష పరిశోధనల నుంచి కృత్రిమ మేధస్సు వరకు మనిషి సామర్థ్యం రోజురోజుకు విస్తరిస్తోంది. కానీ అదే సమయంలో ప్రపంచంలో కోట్లాది మంది ప్రజలు ఒకపూట భోజనం కోసం పోరాడుతున్న వాస్తవం మానవ సమాజానికి పెద్ద ప్రశ్నగా మారుతోంది. ప్రపంచ ఆకలి దినోత్సవం ప్రతి సంవత్సరం వచ్చి పోతున్నా ఆకలి సమస్య మాత్రం ఇంకా ప్రపంచాన్ని వెంటాడుతూనే ఉంది. అభివృద్ధి గణాంకాలు పెరుగుతున్నా పేదల కడుపు నిండని పరిస్థితి సమాజ అసమానతలకు నిదర్శనంగా నిలుస్తోంది. ఆహారం అనేది ప్రతి మనిషి ప్రాథమిక హక్కు. కానీ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు అది ఇంకా అందని వరంగానే మిగిలిపోతోంది. యుద్ధాలు, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, ప్రకృతి విపత్తులు ఆకలి సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ఒకవైపు విలాసవంతమైన జీవనం కొనసాగుతుండగా మరోవైపు పిల్లలు ఆకలితో అలమటించడం మానవత్వానికే మచ్చగా మారింది. ఆహార కొరత కేవలం పేద దేశాల సమస్య మాత్రమే కాదు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా పేద వర్గాలు పోషకాహారం లేక ఇబ్బందులు పడుతున్నాయి.

ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే ఆహారం మొత్తం చూస్తే ప్రతి మనిషికి సరిపడా ఉంటుంది. అయినప్పటికీ సరైన పంపిణీ లేకపోవడం వల్ల కోట్లాది మంది ఆకలితో జీవిస్తున్నారు. ఒకవైపు హోటళ్లలో, వేడుకల్లో టన్నుల కొద్దీ ఆహారం చెత్తబుట్టల్లో పడుతుంటే మరోవైపు పేదవాళ్లు ఆకలితో రాత్రులు గడపడం బాధాకరం. ఆహార వృథా ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారింది. మనిషి అవసరానికి మించి వినియోగించడం కూడా ఈ పరిస్థితికి కారణమవుతోంది. ఆహారం విలువను సమాజం మళ్లీ గుర్తించాల్సిన అవసరం ఉంది. పిల్లల్లో పోషకాహార లోపం పెరగడం భవిష్యత్తు తరాలకు ప్రమాద సంకేతంగా మారుతోంది. సరైన ఆహారం అందక చాలా మంది చిన్నారులు ఎదుగుదలలో వెనుకబడుతున్నారు. బలహీనత, రక్తహీనత, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు పిల్లల జీవితాలపై దీర్ఘకాల ప్రభావం చూపుతున్నాయి. ఒక దేశ భవిష్యత్తు పిల్లల ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. అలాంటి పరిస్థితిలో పిల్లలు ఆకలితో బాధపడటం సమాజ వైఫల్యంగానే చూడాలి.

వ్యవసాయ రంగం బలహీనపడటం కూడా ఆహార భద్రతపై ప్రభావం చూపుతోంది. రైతులు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ పంటలు పండిస్తున్నా సరైన ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ మార్పులు, వర్షాభావం, సాగు వ్యయాల పెరుగుదల రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. రైతు బతికితేనే ఆహార భద్రత సాధ్యమవుతుంది అనే నిజాన్ని ప్రభుత్వాలు గుర్తించాలి. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వకుండా ఆకలి నిర్మూలన గురించి మాట్లాడటం పూర్తి పరిష్కారం కాదు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు కొంత ఉపశమనం కల్పిస్తున్నా ఇంకా చాలా మంది అవసరమైన ఆహారం పొందలేకపోతున్నారు. ఆహార పంపిణీ వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం, అవినీతి, నిర్లక్ష్యం వంటి కారణాలు సమస్యను మరింత పెంచుతున్నాయి. కేవలం పథకాలు ప్రకటించడం సరిపోదు. అవి నిజంగా అర్హులకు చేరుతున్నాయా అనే విషయాన్ని కూడా సమీక్షించాలి. ఆకలి సమస్యను రాజకీయాలకతీతంగా చూడాల్సిన అవసరం ఉంది.

సమాజం కూడా తన బాధ్యతను గుర్తించాల్సిన సమయం వచ్చింది. ఇంట్లో మిగిలిపోయే ఆహారాన్ని వృథా చేయకుండా అవసరమైన వారికి అందించే సంస్కృతి పెరగాలి. యువత సామాజిక సేవలో భాగస్వామ్యం అవుతూ అనేక ప్రాంతాల్లో ఆహార పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం ఆశాజనక పరిణామం. చిన్న సహాయం కూడా ఎవరికో ఒకరికి పెద్ద ఉపశమనం కావచ్చు. ఆకలి బాధను అర్థం చేసుకునే మనసు సమాజంలో పెరిగితేనే మార్పు సాధ్యమవుతుంది. ప్రపంచ ఆకలి దినోత్సవం కేవలం ఒక రోజు నిర్వహించే కార్యక్రమంగా మిగిలిపోకూడదు. ప్రతి మనిషికి ఆహారం అందే వరకు ఈ పోరాటం కొనసాగాలి. ఆకలి లేని ప్రపంచం నిర్మించడం అసాధ్యం కాదు. కానీ అందుకు ప్రభుత్వాలు, సంస్థలు, ప్రజలు కలిసి బాధ్యతగా వ్యవహరించాలి. అభివృద్ధి అంటే కేవలం భవనాలు, సాంకేతికత కాదు. ప్రతి మనిషి కడుపు నిండే పరిస్థితి ఏర్పడినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ఇంట్లో మిగిలిపోయే ఆహారాన్ని వృథా చేయకుండా అవసరమైన వారికి అందించే సంస్కృతి పెరగాలి. యువత సామాజిక సేవలో భాగస్వామ్యం అవుతూ అనేక ప్రాంతాల్లో ఆహార పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం ఆశాజనక పరిణామం. చిన్న సహాయం కూడా ఎవరికో ఒకరికి పెద్ద ఉపశమనం కావచ్చు. ఆకలి బాధను అర్థం చేసుకునే మనసు సమాజంలో పెరిగితేనే మార్పు సాధ్యమవుతుంది. ప్రపంచ ఆకలి దినోత్సవం కేవలం ఒక రోజు నిర్వహించే కార్యక్రమంగా మిగిలిపోకూడదు. ప్రతి మనిషికి ఆహారం అందే వరకు ఈ పోరాటం కొనసాగాలి. ఆకలి లేని ప్రపంచం నిర్మించడం అసాధ్యం కాదు. కానీ అందుకు ప్రభుత్వాలు, సంస్థలు, ప్రజలు కలిసి బాధ్యతగా వ్యవహరించాలి. అభివృద్ధి అంటే కేవలం భవనాలు, సాంకేతికత కాదు. ప్రతి మనిషి కడుపు నిండే

# ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు రాజ్యసభ సీటు?

- కర్ణాటక కోటా నుంచి షర్మిలకు కేటాయించే అవకాశం
- గతంలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కసరత్తు
- హరిప్రసాద్, రాజీవ్ గౌడలతో పాటు పలువురి పేర్ల పరిశీలన
- ఏపీ ఎంపీగా ముగిసిన పరిమళ నత్వానీ పదవీకాలం
- ఝార్ఖండ్ నుంచి బీజేపీ తరపున నత్వానీ పోటీ చేసే యోచన



**అమరావతి - సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు రాజ్యసభ సీటు ఇస్తామని గతంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ఇప్పుడు నెరవేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి లభించే మూడు రాజ్యసభ స్థానాలకు గాను వైఎస్ షర్మిల పేరును అధిష్ఠానం ప్రముఖంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. రాహుల్ గాంధీ స్వయంగా ఇచ్చిన మాట ప్రకారం ఆమెను కర్ణాటక కోటా నుంచి ఎగువసభకు పంపించేందుకు ఢిల్లీ స్థాయిలో జోరుగా కసరత్తు సాగుతోంది. ఈ స్థానాల కోసం కర్ణాటక స్థానిక నేతలైన బీకే హరిప్రసాద్, రాజీవ్ గౌడ పేర్లు ప్రముఖంగా వినపడుతుండగా, కేంద్ర స్థాయి నుంచి కాంగ్రెస్ అధికార ప్రతినిధులు పవన్ ఖేడా, సుప్రియా శ్రీనటేల పేర్లను కూడా పార్టీ నాయకత్వం పరిశీలిస్తోంది. వీరితో పాటు వైఎస్ షర్మిల పేరు కూడా ఈ జాబితాలో చేరడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్ కోటాలో ఇప్పటి వరకు వైఎస్సార్సీపీ రాజ్యసభ ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన రిలయన్స్ ప్రతినిధి పరిమళ నత్వానీ పదవీకాలం ముగిసింది. దీంతో ఆయన మళ్లీ ఝార్ఖండ్ రాష్ట్రం నుంచి ఎగువసభకు ఎన్నికయ్యేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. గతంలో ఝార్ఖండ్ నుంచి రెండు పర్యాయాలు స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన నత్వానీ, ఈ విడతలో మాత్రం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థిగా పోటీ చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఇదే సమయంలో ఝార్ఖండ్‌లో ఖాళీ అయిన రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకదానికి జేఎంఎం అధినేత కుటుంబం నుంచి ఒక మహిళా సభ్యురాలిని బరిలోకి దించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక్కడి రెండో స్థానాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆశిస్తున్నప్పటికీ, ఆ పార్టీకి ఉన్న 16 మంది శాసనసభ్యుల బలం సరిపోవడం లేదు. ఝార్ఖండ్‌లో ఒక రాజ్యసభ సీటు గెలవాలంటే కనీసం 24 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం కావడంతో ఇక్కడ కాంగ్రెస్‌కు సాంకేతిక సమీకరణాలు ప్రతిబంధకంగా మారాయి.

# చంద్రబాబును ఎదుర్కోవాలి..

- ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరాలి: స్థానిక ఎన్నికలపై జగన్ ఫోకస్
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు
- ఏకగ్రీవ ఎన్నిక జరిగితే నియోజకవర్గ ఇంఛార్జి వైఫల్యంగా పరిగణిస్తానని హెచ్చరిక



**అమరావతి - సూర్య వాస్తవం**

ఏపీలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత జగన్ పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేసే క్రమంలో నియోజకవర్గ ఇంఛార్జిలకు ఆయన తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఏ నియోజకవర్గంలోనైనా, ఏ ఒక్క స్థానంలోనైనా ఎన్నిక ఏకగ్రీవమైతే, దానిని పూర్తిగా ఆ ఇంఛార్జి వైఫల్యంగానే పరిగణిస్తానని తేల్చిచెప్పారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, సమన్వయకర్తలు, ఇంఛార్జిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ కుట్రలను ఎదుర్కొని ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. "ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగిందంటే మాత్రం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటా. ఇది మళ్లీ మళ్లీ చెబుతున్నా. అలా జరిగితే అది నియోజకవర్గ ఇంఛార్జి ఫెయిల్యూర్‌గానే భావిస్తా" అని జగన్ స్పష్టం చేశారు.

అభ్యర్థుల ఎంపిక, వారికి ఇవ్వాల్సిన భరోసాపై కూడా జగన్ దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఎస్సీలు బలంగా ఉన్న గ్రామాల్లో వారి నుంచే అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ, ఇంఛార్జి అండగా ఉన్నారనే ధైర్యాన్ని కల్పించాలని, అలా చేస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో వారు మనకు అండగా నిలుస్తారని వివరించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తించి, ఎన్నికల బరిలోకి దింపాలని ఆదేశించారు. చంద్రబాబు ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ నేతలకు సూచించారు. ఇందుకోసం 'వెన్నుపోటు రెండేళ్లు' పేరుతో రూపొందించిన బుక్‌లెట్‌ను ప్రతి ఇంటికీ చేరవేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లోపాలపై ఇంటింటా చర్చ జరిగేలా చేయడం ద్వారా ప్రజలే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని నేతలకు స్పష్టం చేశారు.

# గంజాయి పై అనంత పోలీసులు ఉక్కుపాదం...!

- 7 కిలోల గంజాయి స్వాధీనం
- 14 మంది అరెస్టు



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :**

అనంతపురంలో యువత, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి విక్రయిస్తున్న 14 మంది సభ్యుల అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అనంతపురం పోలీస్ అరెస్టు చేశారు. ప్రత్యేక తనిఖీలు, గంజాయి టెస్టింగ్ కిట్ల సాయంతో ఈ నెట్‌వర్క్‌ను ఛేదించి, నిందితుల నుంచి ఏకంగా 7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం.. అనుమానితులకు గంజాయి టెస్టింగ్ కిట్లు ఉపయోగించి పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చింది. దీంతో





పోలీసులు నిఘా పెట్టి ఈ భారీ స్టింగ్ ఆపరేషన్‌ను పూర్తి చేశారు. కొందరు పోలీసు సిబ్బంది గంజాయి వినియోగదారుల తరహాలో ముఠా సభ్యులను సంప్రతించారు. చిన్న చిన్న ప్యాకెట్లలో గంజాయిని కొనుగోలు చేశారు. ముఠాలో కీలక వ్యక్తి పిషాకి సురేష్ సహా 14 మంది సభ్యులను గుర్తించి, పక్కా ఆధారాలతో వారిని అరెస్టు చేశారు. పట్టుబడినవారిలో పిషాకి సురేష్(36), షికారి మల్లన్న(43), షికారి భరత్(31), షికారి పరశురాం(55), షికారి రవి(36) పాత నేరస్థులు. షికారి సురేష్ గుంతకల్లు రైల్వే స్టేషన్ కేంద్రంగా గంజాయి నెట్‌వర్క్ నడుపుతున్నాడు. స్టేషన్ వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి నుంచి రూ.10 వేలకు కిలో చొప్పున గంజాయిని సురేష్ కొనుగోలుచేస్తాడు. దాన్ని నలుగురు పాత నేరస్థుల సహకారంతో అనంతపురం నగరానికి చేరుస్తాడని తెలిపారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

గురువారం
----------
28 మే 2026



## తొండపాడు గ్రామంలో మహానాడు

**- మొదటి రోజు మహానాడుకు యువనేత గుమ్మనూరు ఈశ్వర్**



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి మండలం తొండపాడు గ్రామంలో పసుపు పండుగ మహానాడు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వర్చువల్ ప ద్ధతిలో క్లస్టర్ వారిగా నిర్వహి స్తున్న సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యు లు గుమ్మనూరు జయరాం ఆ దేశాల మేరకు గుత్తి మండల మరియు పట్టణ వార్డులు 8వ క్లస్టర్ ఇంచార్జ్ గుర్రాల ప్రతాప్ ఆధ్వర్యంలో తొండపాడు గ్రా మం నందు కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధిగా గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువ నేత గుత్తి మరియు పామిడి టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తొండపాడు గ్రామం నందు మ హానాడు కార్యక్రమంకి హాజ రు కావడం జరిగింది.ఈ సం దర్భంగా యువనేత గుమ్మ నూరు ఈశ్వర్ మాట్లాడుతూ డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తు న్న ఈ మహానాడు కార్యక్రమా నికి ఇంత పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేయడానికి కృషి చేసిన నా పసుపు సైనికులకు సోదర సోదరీమణులకు హృ దయపూర్వక ధన్యవాదము లు అని తెలియజేశారు,అ నంతరం తెలుగుదేశం పార్టీలో కష్టపడిన టిడిపి సీనియర్ నా యకులను ఘనంగా సన్మానిం చి మొమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ మరియు మండల తెలుగు దే శం పార్టీ నాయకులు కార్యకర్త లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీసుల వాహనాల తనిఖీ



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి పట్టణం శివారు నాగసముద్రం క్రాస్ వద్ద బుధవారం పోలీసులు వా హనాల తనిఖీలు చేపట్టారు.ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తని ఖీల్లో రోడ్డు నిబంధనలు ఉల్లంఘిం చిన పలువురు వాహన దారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారు లు తప్పనిసరిగా నిబంధనలు పా టించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆయన వెల్లడించారు.

## 7వ వార్డు కౌన్సిలర్ వరదరాజులు మాతృమూర్తికి మృతి

**- నివాళులు అర్పించిన చంద్రగిరి రాధ యాదవ్**



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలో మంగళవారం దినం నా 7వ వార్డు కౌన్సిలర్ వరదరాజులుమాతృమూర్తి స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వైసిపి అనంతపురం జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధ యాదవ్ ఎస్ఎస్ పల్లె వరదరాజులు స్వ గృహానికి విచ్చేసి వారి మాతృమూ ర్తికి పార్థీవ దేహానికి నివాళులు అ ర్పించారు. అనంతరం వరదరాజులుకు ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పద్మని ఏకాదశి



**పామిడి - సూర్య వాస్తవం:** స్థానిక పట్టణంలో దేశంలోనే ఏకైక దేవాల యంగా వెలిసిన శ్రీఅనంత, గజ, గరుడ, లక్ష్మీ నారాయణస్వామి దేవాలయంలో పద్మిని ఏకాదశిని భక్తులు నిష్టాగరిస్తులై భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మూడు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చు అధికమాసంలోని పద్మిని ఏకాదశి సందర్భంగా ప్రధాన పురోహితుడు విశ్వ నాథశర్మ నేతృత్వంలో భక్తులు వేకువజామ నుండి విష్ణు సహస్రనామ పారాయణం గావించారు. స్తోత్ర పారాయణం, భగవద్గీత పఠనం, భజ నలు చేశారు. తోలుత అభిషే కాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి గావించి వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదలు అందించారు.

## క్రైస్తవులకు షెడ్యూల్డ్ కులాల హోదా

# పునరుద్ధరణ అంశంపై కేజీ బాలకృష్ణకు వినతి

**- దళిత క్రైస్తవుల ఎస్సీ హోదాపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన వైఖరి ఇవ్వాలి**

**- దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్**



**పులివెందుల - సూర్య వాస్తవం:** దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ న్యూఢిల్లీలో కేజీ బాలకృష్ణను కలసి దళిత క్రైస్తవులకు, షెడ్యూల్ కులాల వారికి ఎస్సీ హోదా పునరుద్ధరణ అంశంపై ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం మారినంత మాత్రాన దళితులపై కొనసాగుతున్న సామాజిక వివక్ష, అంటరానితనం, గ్రామ బహిష్కరణలు, స్మశానల వివక్ష ,దాడులు ఆగలేదని ఆయన అన్నారు. దళిత క్రైస్తవుల సమస్యలపై గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా దళిత క్రైస్తవుల హక్కులకు మద్దతుగా అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. ఇది సామాజిక న్యాయం పట్ల వారి నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా గతంలో దళిత క్రైస్తవులను ఎస్సీ హోదాలకు అనుకూలంగా తీర్మానం చేసిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. ఎన్నికల సమయంలో దళితులకు బీసీలకు, మైనార్టీలకు హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా అంశంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలన్నారు. ప్రస్తుతం ఇండియా ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న ఆయన కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే ధైర్యం చూపాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షను ప్రతిబింబిస్తూ కేంద్రాన్ని నిలదీయాలని ఆయన డిమాండ్ చేశారు.

1931 హాటన్ నివేదిక నుండి జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ వరకు అన్ని అధ్యయనాలు దళిత క్రైస్తవులపై కుల వివక్ష కొనసాగుతూనే ఉందని తేల్చాయి అన్నారు. అయినప్పటికీ 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ పేరుతో కోట్లాది మంది రాజ్యాంగ హక్కులకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత పార్లమెంట్ ఇప్పటికే 1956లో సిక్కు మతాన్ని అనుసరించే దళితులను ఎస్సీ జాబితాలో చేర్చిందన్నారు. తరువాత 1990లో బౌద్ధ మతాన్ని స్వీకరించిన దళితులకు కూడా అదే హక్కులను విస్తరించింది. అంటే మతం మారినా కుల వివక్ష కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం అప్పుడే అంగీకరించిందన్నారు. అదే న్యాయాన్ని ఇప్పుడు దళిత క్రైస్తవులకు కూడా వర్తింపజేయాలిఅని పేర్కొన్నారు. దళిత క్రైస్తవుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ అత్యంత కీలకమైన అంశంపై ఇక ఆలస్యం చేయకూడదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకుని బాలకృష్ణన్ కమిషన్ త్వరితగతిన తన తుది నివేదికను సమర్పించేలా చర్యలు తీసుకోవాలి ఆయన కోరారు. శతాబ్దాలుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న దళిత క్రైస్తవ సమాజాన్ని ఇక మరింత నిరీక్షింపజేయకూడదు అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీప్రభుత్వం వెంటనే చట్టసవరణ చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్ట రక్షణలను కూడా వర్తింపజేసే విధంగా చూడాలని ఆయన కోరారు.

# గాజులు.... రాజులు కాబోతున్నాయి...!

**- మహిళలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్ నిర్ణయం చారిత్రాత్మకం**

**- ఏపీ స్టేట్ ఉర్దూ అకాడమీ చైర్మన్ జనాబ్ మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ**



**విజయవాడ - సూర్య వాస్తవం**

తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికగా మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు, వ్యవస్థాపకులు, ఏపీ స్టేట్ ఉర్దూ అకాడమీ చైర్మన్ జనాబ్ మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ హృదయ పూర్వకంగా స్వాగతించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."గాజులు రాజులు కాబోతు న్నాయి" అంటూ మహిళా శక్తికి రాజకీయ సాధికారత కల్పించే దిశగా యువనేత నారా లోకేష్ గారు తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. అప్పట్లో మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు, దేశ చరిత్రలోనే తొలిసారిగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి మహిళా గౌరవానికి కొత్త నిర్వచనం ఇచ్చారని గుర్తు చేశారు.అదే వారసత్వాన్ని కొనసాగిస్తూ, "తాతకు తగ్గ మనవడిగా" యువనేత నారా లోకేష్ మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్ ప్రకటించి మహిళలను కేవలం ఓటర్లుగానే కాకుండా, నిర్ణయాలు తీసుకునే నాయకులుగా తీర్చిదిద్దే చారిత్రక అడుగు వేశారని పేర్కొన్నారు.ఇది కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదని... మహిళా సాధికారతకు గొప్ప హామీ అని అభివర్ణించారు.అలాగే, మహిళల గౌరవం ఇంటి నుంచే ప్రారంభం కావాలనే ఆలోచనతో పాఠ్యపుస్తకాలలో మహిళలను కించపరిచే భావజాలాన్ని తొలగించడం, మగవారు కూడా ఇంటి పనుల్లో భాగస్వాములు కావాలనే సందేశాన్ని విద్యా వ్యవస్థలో చేర్చడం వంటి చర్యలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జరిగిన తొలి మహానాడులోనే 2029 నుంచి మహిళలకు 33 శాతం సీట్లు కేటాయింపు అనే కీలక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని తెలిపారు."నాడు ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు ఇచ్చారు... నేడు లోకేష్ రాజకీయ హక్కు ఇచ్చారు..." అని ఫరూఖ్ షుబ్లీ పేర్కొన్నారు. ఈ నిర్ణయం మహిళల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచడమే కాకుండా, భవిష్యత్ తరాలకు కొత్త దిశను చూపిస్తుందని అన్నారు.

## భారీ వృక్షం కూలి ట్రాక్టర్ ధ్వంసం

**- తృటిలో తప్పిన పెను ప్రమాదం**



**తొండూరు - సూర్య వాస్తవం :** తొండూరు మండల పరిధిలోని భద్రంపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం సుమారు 500 సంవత్సరాల నాటి భారీ వృక్షం ఒక్కసారిగా నేలకూలింది. దీంతో అక్కడ నిలిపి ఉంచిన ట్రాక్టర్ పూర్తిగా ధ్వంసమైంది. గ్రామంలోని రహదారి పక్కన ఉన్న ఈ పురాతన వృక్షం ఇటీవల కురిసిన భారీ వర్షాలు,ఈదురుగాలుల ప్రభావంతో బలహీనపడినట్లు స్థానికులు తెలిపారు. మంగళవారం సాయంత్రం హఠాత్తుగా చెట్టు కూలి సమీపంలో నిలిపి ఉన్న ట్రాక్టర్‌పై పడింది. దీంతో ట్రాక్టర్ ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. ఘటన జరిగిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే భారీ వృక్షం కూలడంతో గ్రామస్తుల్లో భయాందోళన నెలకొంది. చెట్టు రహదారిపై పడటంతో కొంతసేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న స్థానికులు, గ్రామస్తులు వెంటనే స్పందించి చెట్టు కొమ్మలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.



## కందుకూరి వీరేశలింగం, జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలోని పుడబల్ గ్రౌండ్ పెన్షన ర్ల భవనంలో కో శాధికారి జెన్నే కుల్లాయి బా బు, సెక్రెటరీ రామ్ మోహన్ ఆధ్వర్యంలో కందుకూరి వీ రేశ లింగంపంతులు,జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ముందుగా వీరేశలింగం పంతులు,జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటాలకు కోశా ధికారి జెన్నే కుల్లాయిబాబు, జాయింట్ సెక్రటరీ వెంకటేష్ పూల మాల వేసి నివాళుల ర్పించారు.జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి మాట్లా డుతూ వీరు తూర్పుగోదావరి జిల్లా కు చెందిన సంఘ సమ స్కర్త,కవి,బహుముఖ ప్రజ్ఞాశా లి,గద్య తిక్కన బిరుదాంకితు లు.వీరు తొలి తెలుగు నవలా రచయిత.వీరు స్త్రీ విద్యకై ఉద్యమించారు. బాలికల కోసం పాఠశాలలు స్థాపించి మగ పి ల్లలతో పాటు ఆడ పిల్లలు కూడా కలిసి చదువుకోవడం ప్రవేశ పెట్టారని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపా రు.పండిట్ జవహర్ లాల్ నె హ్రూ భారత దేశం తొలి ప్రధానిగా పని చేశారు. వీరికి పిల్లలు అంటే చాలా ఇష్టం.వీరు భారత దేశ నిర్మాణానికి పునా ది వేసిన మహోన్నత నాయకులు అని కుల్లాయిబాబు కొనియాడారు. ఈ కార్యక్రమం లో సెక్రెటరీ రామ్ మోహన్,కో శాధికారి జెన్నే కుల్లాయిబాబు, జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణరెడ్డి, వెంకటేష్, షైక్షావలి, నారాయణరెడ్డి,చెన్నా రెడ్డి, గోవిందప్ప, ఫక్రుద్దీన్, శామ్యూల్, ఓబులేసు తదితరు లు పాల్గొన్నారు.

# పండిట్ నెహ్రూ గొప్ప దేశభక్తుడు, దార్శనికుడు నవభారత నిర్మాత

**- మదరిండియా మహా పుత్రుడు కారణజన్ముడు**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె – సూర్య వాస్తవం :** స్వాతంత్ర సమరయోధుడు, భారత తొలి ప్రధాని, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, భారతరత్న స్వర్గీయ పండిట్ నెహ్రూ 62వ వర్ధంతిని బుధవారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ ఆగర్భ శ్రీమంతుడు,ఉన్నత విద్యావంతుడు అయినప్పటికీ గాంధీజీ పిలుపు మేరకు పండిట్ నెహ్రూ స్వాతంత్ర్య ఉద్యమంలో దూకి సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం ఇలా అన్ని ఉద్యమాలలో పాల్గొన్నారు. 9సార్లు జైలుకు వెళ్లి 9 సంవత్సరాలు దుర్భర జైలు జీవితం గడిపారు. జైలులో ఉన్నప్పుడే తల్లి,తండ్రి,భార్య చనిపోయారు. జైలులో ఉన్నప్పుడే గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ, ది ఆటోగ్రఫీ, డిస్కవరీ ఆఫ్ ఇండియా అనబడే మూడు విశిష్ట గ్రంథాలు రాశారు. ఏఐసీసీ అధ్యక్షులుగా ఆరు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేశారు. 17 సంవత్సరాలు దేశ ప్రధానిగా నవభారత నిర్మాణానికి కృషి చేశారు. భాక్రా నంగల్, హిరాకుడ్,నాగార్జునసాగర్,బియాస్, తుంగభద్ర, కోసి, దామోదర వ్యాలీ డ్యాం తదితర సాగునీటి ప్రాజెక్టులు నిర్మించారు. భిలాయ్, దుర్గాపూర్, రూర్కెలా ఉక్కు కర్మా గారాలు నిర్మించారు. సాగునీటి ప్రాజెక్టులను, కర్మాగారా లను ఆధునిక దేవాలయాలు గా వర్ణించారు. ఐఐటి, ఐఐఎం, ఎయిమ్స్, డిఆర్డి ఓ,ఎల్ఐసి, ఇస్రో, బీహెచ్ ఈఎల్, ఓఎన్జిసి, బెయిల్ లాంటి అనేక ప్రతిష్టాత్మకమైన సంస్థలు స్థాపించారు. పంచశీల ప్రబోధకుడు, పంచవర్ష ప్రణాళికల ప్రాణదాత, అలీన ఉద్యమ పితామహుడు. 1953లో పాండిచ్చేరిని,1961 లో గోవాను భారతదేశంలో విలీనం చేశారు. నెహ్రూ ప్రధాని కాకపోయి ఉంటే దేశం మళ్ళీ బానిసత్వం లోకి గానీ, నియంతృత్వంలోకి గాని పోయి ఉండేది.లేదా దేశం విచ్ఛిన్నమైపోయి ఉండేది. పండిట్ నెహ్రూ మదర్ ఇండియా మహా పుత్రుడు. చరితార్థుడు, చరిత్రకారుడు, కారణ జన్ముడు, యుగపురుషుడు అని తులసి రెడ్డి కొనియాడారు. నెహ్రూ ప్రతిష్టను తగ్గించాలని కొందరు బిజెపి నాయకులు ప్రయత్నించడం దురదృష్టకరం. ఆకాశం మీద ఉమ్మి వేస్తే అది తిరిగి తమ ముఖం మీదనే పడుతుందన్న నగ్న సత్యాన్ని నెహ్రూ విమర్శకులు గ్రహిస్తే మంచిదని తులసి రెడ్డి హితవు పలికారు.

**కందుకూరి వీరేశలింగం.**

స్వర్గీయ కందుకూరి వీరేశలింగం పంతులు107వ వర్ధంతిని బుధవారం వేంపల్లె లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కందుకూరి గొప్ప సంఘసంస్కర్త,స్త్రీ జనోద్ధారకుడు, నవయుగ వైతాళికుడు, సాహితీవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలుగు భాషోద్ధారకుడు అని తులసి రెడ్డి ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షులు చాగలేటి వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్రెడ్డి అలివేలమ్మ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్, చక్రాయపేట మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ

- **హౌస్ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**
- **నేలకొరిగిన అరటి పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్**
- **పంట నష్టం ప్రాథమిక నివేదికలను ప్రభుత్వానికి నివేదిస్తాం**






**వేముల – సూర్య వాస్తవం:** వేముల మండలం గోంది పల్లి గ్రామంలో హౌస్ సర్వే ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్, డి ఆర్ ఓ మల్లికార్జునుడు, పులివెందుల ఆర్ డి ఓ చిన్నయ్య సంబంధిత అధికారుల తో కలిసి పరిశీలించారు. బుధవారం పులివెందుల నియోజకవర్గ పర్యటనలో భాగంగా.. వేముల మండల పరిధిలోని గొందిపల్లె గ్రామంలో.. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి సన్నాహక ఏర్పాట్లలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలను పరిశపరిశీలించాలి. ఈ సందర్భంగా గొందిపల్లె గ్రామంలో హౌస్ సర్వే కార్యక్రమంలో పాల్గొని గ్రామస్థులతో మాట్లాడి ఎన్యుమరేషన్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేముల మండల పరిధిలోని మేడపెంట గ్రామంలో అకాల వర్షం, ఈదురు గాలులకు నేలకొరిగిన అరటి పంటను పరిశీలించారు. అరటి పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి.. సంబంధిత అధికారులతో పంట నష్టం ప్రాథమిక నివేదికలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపిరు వేముల మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్ ప్రాంగణాల్లో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ బిల్డింగుల నిర్మాణ పనులను పరిశీలించారు. కిచెన్ షెడ్ల నిర్మాణ పనులు చేపడుతున్న ఇంజనీరింగ్ అధికారులకు సెంట్రలైజ్డ్ మోడల్ కిచెన్ షెడ్ నిర్మాణ పనులపై పలు సూచనలు, సలహాలు, ఆదేశాలిచ్చిన అనంతరం.. పాఠశాలల పునఃప్రారంభం నాటికి స్మార్ట్ కిచెన్ షెడ్లను నిర్వహణలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్వో మలికార్జునుడు, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, డిహెచ్ఓ సతీష్ కుమార్, డిఆర్డీఏ పిడీ రాజ్యలక్ష్మి,పీఆర్ ఎస్.ఈ. మద్దన్న, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి , స్టెప్.సీఈవో జోయల్ విజయ్ కుమార్, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె సిటీఎం క్లస్టర్‌లో ఘనంగా వర్చువల్ మహానాడు





**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:**

మహానాడు మొదటి రోజు సందర్భంగా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని మదనపల్లి నియోజకవర్గం జువీ క్లస్టర్--3లో ఏర్పాటు చేసిన మహానాడు ప్రాంగణంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు జాతి గర్వకారణం అన్న నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి మహానాడు కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం మహానాడు విజయవంతానికి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన సుగవాసి ప్రసాద్ బాబు స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పలు సూచనలు చేశారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సంక్షేమానికి, భవిష్యత్ రాజకీయ దిశను నిర్ణయించే వేదికగా మహానాడు నిలవాలని ఆకాంక్షించారు.

పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త మహానాడులో భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వైభవంగా అవధూత గణపతి సచ్చిదానంద స్వామీజీ 84వ జన్మదిన మహోత్సవం



**పామిడి – సూర్యవాస్తవం :** పామిడి శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రంలో జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి పర్వదినమైన బుధవారం రోజున శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ వారి 84వ జన్మదిన మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.
ఈ సందర్భంగా శ్రీ గురు పాదుకలకు విశేష పంచామృత అభిషేకములు, పూజలు, అర్చనలు నిర్వహించగా, అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం ప్రత్యేక శ్రీ దత్త కాకడ హారతి కార్యక్రమం భక్తి ప్రపత్తులతో నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో శ్రీ గురు దత్త సేవా సమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజ్య గురుదేవుల దివ్యానుగ్రహాన్ని పొందారు.

# త్యాగానికి సహనానికి ప్రతీక బక్రీద్ పండుగ



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :** త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే పవిత్ర పండుగ బక్రీద్ అని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజక వర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. ఈద్ అల్-అదా (బక్రీద్) పండుగ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని ముస్లిం సోదర సోదరీ మణులందరికీ ఆయన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినం ప్రతి కుటుంబానికి శాంతి, సామరస్యం, సంతోషం, మంచి ఆరోగ్యం తీసుకురావాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అల్లా అనుగ్రహంతో మన జీవితాల్లోని అన్ని సమస్యలు తొలగిపోయి, సమాజంలో మత సామరస్యం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రేమాభిమానాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ సుగవాసి ప్రసాద్ బాబు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.


# బాలికపై వేధింపులు.. నిందితుడికి 5 ఏళ్ల జైలు శిక్ష



**చెన్నూరు– సూర్య వాస్తవం:** మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడికి కడప ఫోక్సో కోర్టు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3 వేల జరిమానా విధించింది. చెన్నూరు మండలం కొక్కరాయపల్లి గ్రామానికి చెందిన గొడ్లవీటి ఈశ్వరయ్యపై 2022లో పోక్సో కేసు నమోదు కాగా, విచారణ అనంతరం కోర్టు ఈ తీర్పు వెలువరించింది. అప్పటి ఎస్ఐ బి. శ్రీనివాసుల రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, ప్రస్తుత ఇన్స్పెక్టర్ షేక్ చాంద్ బాషా సాక్షులను కోర్టులో హాజరు పరిచి నిందితుడికి శిక్ష పడేలా చర్యలు తీసుకున్నారు. ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొమ్మినేని వేణుగోపాల్ వాదనలు వినిపించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు గోపి, పుల్లయ్యలను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

# జననేతను కలిసిన యువనేత పాలేటి నాగార్జున

**- యువనాయకుడికి జగన్ మార్గనిర్దేశం**



**నాయుడుపేట – సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు పాలేటి నాగార్జున, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ను విజయవాడ తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులు, యువత పాత్ర, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు తెలిసింది. యువత ప్రజల్లోకి వెళ్లి పార్టీ ఆశయాలను విస్తృతంగా తీసుకెళ్లాలని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని జగన్ యువనాయకుడికి సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు వైసీపీ నాయకత్వం అండగా ఉంటుందని జగన్మోహన్ రెడ్డి యువనేత నాగార్జునకు భరోసా ఇచ్చినట్లు సమాచారం. ప్రజలకు చేరువై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, యువతలో మరింత చైతన్యం తీసుకురావాలని నాగార్జున కు సూచించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పాలేటి నాగార్జున మాట్లాడుతూ, జగన్ మార్గనిర్దేశం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా యువతతో కలిసి పనిచేస్తానని తెలిపారు. అలాగే ఈ భేటీకి సహకరించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు, వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డికు పాలేటి నాగార్జున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీ పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ, యువతకు ఇది మరింత ఉత్సాహాన్ని నింపుతుందని అభిప్రాయపడ్డారు.

## అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావుకు అదనపు ఎస్పీగా పదోన్నతి... బాధ్యతలు స్వీకరణ

**- ఐజిపి, జిల్లా ఎస్పీలను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన అదనపు ఎస్పీ**

**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురం అర్బన్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న వి.శ్రీనివాసరావు అదనపు ఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ పదోన్నతిలో భాగంగా ఆయన ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీగా అత్యంత ఉత్సాహంగా పదవీ బాధ్యతలను చేపట్టారు.



**ఐజిపి, జిల్లా ఎస్పీలతో మర్యాదపూర్వక భేటీ**

బాధ్యతలు స్వీకరించిన అనంతరం అదనపు ఎస్పీ వి.శ్రీనివాసరావు గారు స్థానిక రేంజ్ కార్యాలయంలో గౌరవనీయులైన ఐజిపి డాక్టర్ షెముషిని , అలాగే... జిల్లా ఎస్పీ పి.జగదీష్‌ని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు ఆయనకు అభినందనలు తెలిపి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

**వి.శ్రీనివాసరావు సుదీర్ఘ పోలీస్ ప్రస్థానం :**

**స్వస్థలం :** గుంటూరు జిల్లా.

పోలీస్ శాఖలో ప్రవేశం : 16-01-1989 సుదీర్ఘ కాలం క్రితం ఆయన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్.ఐ)గా పోలీస్ శాఖలో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు.

**పదోన్నతులు – సేవలు:** తన ప్రతిభ, నిబద్ధతతో సి.ఐ గా, ఆ తర్వాత డీఎస్పీగా పదోన్నతులు పొందుతూ రాష్ట్రంలోని పలు కీలక ప్రాంతాలలో సమర్థవంతంగా విధులు నిర్వహించారు.

**అనంతపురంలో ప్రస్థానం :** గత ఏడాది 24-09-24 తేదీన అనంతపురం అర్బన్ డీఎస్పీగా బదిలీపై వచ్చి, ఇక్కడి శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం ఆయనకు అదనపు ఎస్పీగా పదోన్నతి లభించడం పట్ల జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కరకముక్కల బడికి 'గ్రహణం'..

**- రూ.1.5 కోట్ల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరేనా**

**- అధికారుల నిర్లక్ష్యం, విద్యార్థులకి శాపం**

**- విద్యార్థుల జీవితాలతో చెలగాటం**

**ఉరవకొండ – సూర్య వాస్తవం :** కరకముక్కల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల దుస్థితి నిజంగా చాలా ఆందోళ నకరంగా ఉంది. విద్యార్థుల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఇంతటి సున్నితమైన సమస్యపై తక్షణమే అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రాణ సంకటంగా మారిన పాత 380 మంది విద్యార్థులు చదువుతున్న పాత పాఠశాల గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. పైకప్పు పెచ్చులు ఇప్పటికే నాలుగు సార్లు ఊడిపడ్డాయి. ఒకసారి ఇద్దరు విద్యార్థులకు గాయాలు కూడా అయ్యాయి. నిత్యం భయాందో ళనల మధ్యే విద్యార్థులు, ఉపాధ్యాయులు గడపాల్సి వస్తోంది. అర్ధాంతరంగా నిలిచిన 'నాడు-నేడు' పనులు గత ప్రభుత్వంలో రూ.1.5 కోట్ల నిధులతో నూతన భవన నిర్మాణం చేపట్టినప్పటికీ, నిధులు సరిపోక పనులు మధ్యలోనే ఆగిపోయాయి. నూతన భవనాన్ని ఊరి చివర, చెరువులో నాసిరకంగా నిర్మించారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రారంభానికి ముందే కార్యాలయ గది, మరుగుదొడ్లు దెబ్బతింటున్నాయి. దీనివల్ల రూ. కోటిన్నర ప్రజాధనం వృథాగా మారింది. పాఠశాల కోసం వచ్చిన 250 నూతన బెంచీలలో కేవలం 10 మాత్రమే మిగిలాయి, మిగిలినవి మాయమవడం తీవ్ర అవినీతి లేదా నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఇటువంటి వార్తలు సమాజంలో బాధ్యతగల అధికారుల దృష్టికి వెళ్లడం చాలా ముఖ్యం. భవిష్యత్తు తరాల చదువు, ప్రాణాల రక్షణ దృష్ట్యా సంబంధిత విద్యాశాఖ అధికారులు, కలెక్టర్ వెంటనే స్పందించి, విచారణ జరిపి పనులు పూర్తి చేయించడమే కాకుండా, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆశిద్దాం.



## పులివెందుల ప్రజలకే కన్నమేశారు

**- బీటెక్ రవి వ్యాఖ్యలపై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సంచలన కౌంటర్**

**- కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధమా?**

**- టీడీపీ నేతకు వైఎస్ అవినాష్ రెడ్డి బహిరంగ సవాల్**

**పులివెందుల అర్బన – సూర్య వాస్తవం:** తమపై టీడీపీ నాయకుడు బీటెక్ రవి చేస్తున్న ఆరోపణలను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన బీటెక్ రవికి బహిరంగ సవాల్ విసిరారు. నోరుందని చెప్పి వైఎస్ రాజారెడ్డి, స్వర్గీయ వైఎస్ రాజేషఖర రెడ్డి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లేదా తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీలో గుర్తింపు వస్తుందేమో కానీ, ప్రజలు ఎవరూ ఇలాంటి చౌకబారు రాజకీయాలను హర్షించరని అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు.



**పులివెందుల ప్రజలకే కన్నమేశారు!**

సాధారణంగా దొంగలు రాత్రికి రాత్రి కోటీశ్వరులు అవ్వడానికి బ్యాంకులకు కన్నం వేస్తారని వింటుంటామని, కానీ బీటెక్ రవి మాత్రం బ్యాంకులకు కాదు, ఏకంగా పులివెందుల నియోజకవర్గానికి, ఇక్కడి ప్రజలకే కన్నం వేశారని అవినాష్ రెడ్డి తీవ్రమైన సెటైర్లు వేశారు. బీటెక్ రవి పులివెందులకు ఎలా కన్నం వేశారనే విషయాన్ని త్వరలోనే పూర్తి ఆధారాలతో (విత్ ప్రూఫ్స్) ప్రజల ముందు ఉంచుతానని చెప్పారు. అమరావతిలో భవనాలకు, అద్దాలకు పెట్టే అనవసర ఖర్చును తగ్గిస్తే రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను పూర్తి చేయవచ్చని తాము అంటే.. ఆ మేలు చేసే అంశాలను వదిలేసి మంత్రులు కేవలం 'క్రిమినల్ పాలిటిక్స్' అనే మాటపైనే రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. పులివెందుల ప్రజలను దోచుకుంటున్న అక్రమార్కులను భవిష్యత్తులో చట్టం ముందు నిలబెడతామని బీటెక్ రవి అన్ని తెలుసుకొని మాట్లాడాలని ఎంపీ అవినాష్ రెడ్డి హెచ్చరించారు.

# నిండా మునిగిన ధర్మవరం ఏరియా హాస్పిటల్

- నాడు రోస్టర్ మాయ
- రోస్టర్ సైకిల్‌లో అవకతవకలు..
- ఆసుపత్రుల్లో మురుగు నీటి మునకలు!
- వ్యవస్థలను భ్రష్టు పట్టించిన అధికారుల నిర్లక్ష్యం!
- అక్కడ ఏపీ రిక్రూట్‌మెంట్ మాయాజాలం..
- ఇక్కడ ధర్మవరం ఏరియా హాస్పిటల్ జలమయం!
- నిబంధనలు గాల్లోకి.. రోగుల ప్రాణాలు మురుగు నీట్లోకి!
- రోస్టర్ సైకిల్ లోపాలతో రిక్రూట్‌మెంట్ వ్యవస్థ అభాసుపాలైంది.
- డ్రైనేజీ వ్యవస్థ లోపాలతో సాక్షాత్తూ ప్రభుత్వ ఆసుపత్రి వార్డులు మురుగునీటితో నిండిపోయాయి.



**అనంతపురం / ధర్మవరం – సూర్య వాస్తవం :** ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం లోపిస్తే వ్యవస్థలు ఎంతలా దిగజారిపోతాయో చెప్పడానికి ఒకవైపు నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ స్కామ్, మరోవైపు రోగుల ప్రాణాలతో ఆడుకుంటున్న ధర్మవరం ఏరియా ఆసుపత్రి దుస్థితే సజీవ సాక్ష్యాలు. చట్టాలు, జీవోలను తుంగలో తొక్కి తమకు నచ్చినట్టు చక్రం తిప్పే కొందరు అధికారుల వల్లే ఈరోజు ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. నరకప్రాయమైన వార్డులు: సెలైన్ బాటిళ్లు తగిలించుకున్న రోగులు, పసిపిల్లలతో ఉన్న తల్లులు నల్లటి డ్రైనేజీ నీటి వాసన భరించలేక బెడ్లపైనే కాళ్లు పైకి ముడుచుకుని కూర్చున్నారు.

**రికార్డులు రక్షించే నాథుడేడి?:** కంప్యూటర్లు, ఆసుపత్రి ఫైళ్లు ఉన్న టేబుళ్ల చుట్టూ మోకాళ్లోతు నీరు చేరింది. ఏఓ హయాంలో రిక్రూట్‌మెంట్ రికార్డులు ఎలా అస్తవ్యస్తం అయ్యాయో.. ఇక్కడ ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ రికార్డులు కూడా మురుగునీటిలో తడిసి ముద్దవుతున్నాయి.

**సిబ్బంది దైన్యం:**

డాక్టర్లు, నర్సులు అదే మురుగునీటిలో నడుస్తూ ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సిన దుస్థితి నెలకొంది. అక్కడ అధికార దుర్వినియోగంతో నిరుద్యోగుల భవిష్యత్తును నీటిపాలు చేస్తే.. సరిగ్గా అదే తరహా 'పరిపాలనా వైఫల్యం' బుధవారం నాడు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల ప్రాణాలను మురుగునీటి పాలు చేస్తోంది.

**మంత్రి పర్యటన ఫ్లాప్..**

**48 గంటల్లోనే బట్టబయలైన వాస్తవాలు!**

గత శనివారం (మే 23న) రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ఇదే ధర్మవరంలో అట్టహాసంగా "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రారంభించారు. డ్రైనేజీలు సరిగ్గా లేకపోతే పట్టణాలు మునుగుతాయని స్పీచ్‌లు ఇచ్చారు. కానీ మంత్రి ఆదేశాలను స్థానిక మున్సిపల్, మెడికల్ అధికారులు ఎంతలా బేఖాతరు చేశారో రాత్రి కురిసిన వర్షం సాక్ష్యాలతో సహా నిరూపించింది.

నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న రోస్టర్ స్కామ్ అధికారులపై మరియు రోగుల ప్రాణాలను పణంగా పెట్టిన ధర్మవరం ఆసుపత్రి అధికారులపై తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నిరుద్యోగులు మరియు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా ఆధునిక భారతదేశ నిర్మాత పండిట్ జవహర్లాల్ నెహ్రూ 74వ వర్ధంతి వేడుకలు

**ఒంగోలు -సూర్య వాస్తవం :** ఆధునిక భారతదేశ నిర్మాత ,భారతదేశపు మొదటి ప్రధానమంత్రి, ఆధునిక భారతదేశ రూప శిల్పులలో ఒకరు, స్వతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన నాయకులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి 74వ వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని అయిన జవహర్లాల్ నెహ్రూ దేశ ప్రజాస్వామ్య సామ్యవాద లౌకిక స్వరూపాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని సహాయ నిరాకరణ శాసన ఉల్లంఘన స్వాతంత్ర ఉద్యమాలలో కీలక ఘట్టాలలో నెహ్రూ చూపిన నాయకత్వం ఆయనను ఒక ప్రముఖ జాతీయవాదిగా సుస్థిర స్థానంలో నిలబెట్టిందని ఆయన ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని సైదా తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకేసి రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ, మైనార్టీ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మనం ప్రసన్నరాజు, షేక్ మహబూబి, కుంద్రు గుంట సుబ్బారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, ఇరిగినేని వెంకట నరసయ్య, సుధీర్ వర్మ, ఉంగరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ అధినేతను మర్యాదపూర్వకంగా కలిసిన పార్టీ సీనియర్ నేతలు

- పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయంపై జగన్మోహన్ రెడ్డితో కీలక చర్చలు
- మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య, జిల్లా అధ్యక్షుడు కాకాణికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



**నాయుడుపేట -సూర్య వాస్తవం :**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు విజయవాడ తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ను సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ సోషల్ మీడియా అధ్యక్షులు నాగిరెడ్డి లక్ష్మీ ప్రసన్న కుమార్ రెడ్డి కలిసి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారితో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, కార్యకర్తల సమన్వయం, సోషల్ మీడియా బలోపేతంపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు వారికి భరోసా ఇచ్చినట్లు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్సీపీని మరింత బలోపేతం చేసే దిశగా సమష్టిగా కృషి చేయాలని ఆయన సూచించినట్లు నాయకులు వెల్లడించారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తామని తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయమని, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. అలాగే సోషల్ మీడియా వేదికగా పార్టీ స్వరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని నాగిరెడ్డి లక్ష్మీ ప్రసన్న కుమార్ రెడ్డి తెలిపారు. పార్టీపై జరుగుతున్న దుష్ప్రచారాలను తిప్పికొడుతూ, వైఎస్సార్సీపీ విధానాలను ప్రజలకు చేరవేసే కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీ కలిసే అవకాశం కల్పించి సహకరించిన మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య , వైఎస్సార్సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నాయకత్వం కార్యకర్తలకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తోందని కొనియాడారు. పార్టీ సీనియర్ నేతల ఈ భేటీతో సూళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నట్లు పార్టీ కార్యకర్తలు పేర్కొన్నారు.

# ఏ ప్రాంతానికి వెళ్లినా స్థానిక భాషలో మాట్లాడటానికే ప్రయత్నిస్తా : శ్రీలీల

తాను ప్రతి భాషను గౌరవిస్తానన్న శ్రీలీల
ప్రస్తుతం నాలుగైదు భాషల్లో ప్రాజెక్టులు చేస్తున్నట్టు వెల్లడి
స్థానిక భాషలో మాట్లాడటం వల్ల ప్రేక్షకులతో బంధం పెరుగుతుందన్న శ్రీలీల



టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల ఇండస్ట్రీలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే తన అద్భుతమైన డాన్స్, చలాకీతనంతో యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినప్పటికీ, ఈ అమ్మడికి టాలీవుడ్‌తో పాటు ఇతర పరిశ్రమల్లోనూ వరుస అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ 'ఐ-55' ప్రాజెక్ట్‌తో పాటు, బాలీవుడ్‌లో కార్తీక్ ఆర్యన్ సరసన 'ఆషికీ-3' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది.

భాషా భేదాలు లేకుండా ఇండియన్ సినిమాలో దూసుకుపోతున్న శ్రీలీల... తాజాగా భాష, సంస్కృతిపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వివిధ చిత్ర పరిశ్రమల్లో పనిచేయడంపై ఆమె మాట్లాడుతూ.. "నేను ప్రతి భాషను ఎంతో గౌరవిస్తాను. ప్రస్తుతం నాలుగు, ఐదు భాషల్లో ప్రాజెక్టులు చేస్తున్నాను. నేను ఏ కొత్త ప్రాంతానికి వెళ్లినా, స్టేజ్ పైన ఉన్నంతసేపూ అక్కడి స్థానిక భాషలోనే మాట్లాడటానికి ప్రయత్నిస్తాను. ఆ ప్రాంత ప్రజలకు, వారి సంస్కృతికి నేను ఇచ్చే కనీస గౌరవం అది" అని స్పష్టం చేసింది.

పబ్లిక్ ఈవెంట్స్‌లో స్థానిక భాషలో మాట్లాడటం వల్ల ప్రేక్షకులకు, సెలబ్రిటీలకు మధ్య ఉన్న దూరం తగ్గి, ఒక మంచి అనుబంధం ఏర్పడుతుందని శ్రీలీల అభిప్రాయపడింది. ఇది కేవలం సినిమా పబ్లిసిటీ కోసం చేసే పని కాదని, మనకు గుర్తింపునిచ్చిన ఆయా ప్రాంతాల ఐడెంటిటీని గౌరవించడమేనని తెలిపింది.



## డిప్యూటీ సీఎంతో నిర్మాతల భేటీ

తెలుగు సినీ నిర్మాతల మండలికి చెందిన ప్రముఖ నిర్మాతలు రవి శంకర్, సూర్యదేవర నాగవంశీ, సాహు గారపాటి, సతీష్ కుమార్ తదితరుల బృందం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను రాజమండ్రిలోని షెల్టాన్ హోటల్‌లో కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. భేటీ అనంతరం నిర్మాతలు మాట్లాడుతూ, "గత రెండు వారాలుగా సినిమా ఇండస్ట్రీలో నెలకొన్న పరిస్థితులపై పవన్ కళ్యాణ్‌తో చర్చించాము. ఆయన సమస్యలను సుదీర్ఘంగా విన్నారు. త్వరలోనే అన్ని సమస్యలకు పూర్తి పరిష్కారాలు వస్తాయని, నిర్మాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మల్టీప్లెక్స్ మోడల్ తరహాలో లాభాల్లో కొంత శాతం షేరింగ్ అమలు చేస్తే సింగిల్ స్క్రీన్ థియేటర్లు నిలబడతాయని వివరించాము. కేవలం 'పెద్ది' సినిమా గురించే కాకుండా, సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లాము. నిర్మాతలు--ఎగ్జిబిటర్ల మధ్య ఉన్న వివాదాలు త్వరలోనే పరిష్కారమవుతాయని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఈ అంశాలపై దృష్టి సారించాలని ఆయన సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్‌కు సూచించారు" అని తెలిపారు.

## సల్మాన్ ఖాన్ కు జోడీగా నయనతార



కథానాయిక నయనతార తాజాగా బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ సరసన ఓ భారీ ప్రాజెక్ట్‌లో నటించనుంది. టాలీవుడ్ స్టార్ దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ భారీ బడ్జెట్ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా ఎంపికైంది. ఇప్పటికే షారుఖ్ ఖాన్ నటించిన సూపర్ హిట్ చిత్రం 'జవాన్' ద్వారా నయనతార హిందీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆమె చేసిన స్టైలిష్ యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సల్మాన్ ఖాన్‌తో చేస్తున్న తాజా ప్రాజెక్ట్‌లో నయనతార పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని సమాచారం. 'జవాన్' తరహాలోనే ఇందులో కూడా ఆమె యాక్షన్ ప్రధాన పాత్రలో కనిపించనుందని తెలుస్తోంది. ఈ సినిమా కోసం నయనతార డూప్ లేకుండా, ఫైట్ మాస్టర్ల పర్యవేక్షణలో స్వయంగా యాక్షన్ స్టంట్స్ చేస్తోందని సమాచారం.



# వైభవ్ విధ్వంసం

2026 సీజన్‌లో సంచలనాలు సృష్టిస్తున్న 15 ఏళ్ల యువ కెరటం, రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మరో అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపిఎల్ ఒక సీజన్ లో అత్యధిక సిక్సులు కొట్టిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. క్రిస్ గేల్ 2012 ఐపీఎల్ సీజన్‌లో 59 సిక్సులు బాదగా, తాజా వైభవ్ సూర్యవంశీ(65సిక్సర్లు) ఆ రికార్డును అధిగమించాడు. అలాగే ఒక ఐపిఎల్ సీజన్ లో 600 పరుగుల మైలురాయిని దాటిన తొలి టీనేజర్‌గా కూడా మరో ఘనతను అందుకున్నాడు. ఇంతకుముందు దేవదత్ పడిక్కల్ (580) రికార్డును తాజాగా వైభవ్ బ్రేక్ చేశాడు. ఈ జాబితాలో రిషభ్ పంత్, పృథ్వీ షా వంటి స్టార్లను సైతం వెనక్కి నెట్టాడు.

29 బంతుల్లో 97 పరుగులు
తృటిలో చేజారిన ప్రపంచ రికార్డు



న్యూ ఛండీగడ్: ఎలిమినేటర్ లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. మొహాలీలోని మహారాజా యాదవీంద్ర సింగ్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన కీలక పోరులో రాజస్తాన్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (97; 29 బంతుల్లో, 5 ఫోర్లు, 12 సిక్సర్లు), ధ్రువ్ జురెల్ (50; 21 బంతుల్లో, 5 ఫోర్లు, 3 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగారు. దీంతో రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 243 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. టాస్ గెలిచిన సన్‌రైజర్స్ కెప్టెన్ పాట్ కమిన్స్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆ నిర్ణయం తప్పని తేలింది.బి పాట్ కమిన్స్ బౌలింగ్‌ను లక్ష్యంగా చేసుకుని వైభవ్ మరింత రెచ్చి పోయాడు. కమిన్స్ వేసిన ఒకే ఓవర్‌లో ఏకంగా 25 పరుగులు పిండుకున్నాడు. తన విధ్వంసకర ఇన్నింగ్స్‌తో కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులకు చేరుకున్నాడు. అయితే, దురదృష్టవశాత్తూ కేవలం 3 పరుగుల తేడాతో రికార్డు సెంచరీని చేజార్చుకున్నాడు. ఈ క్రమంలోనే, ఒకే ఐపీఎల్ సీజన్‌లో 600 పరుగులు పూర్తి చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా రిషబ్ పంత్ రికార్డును సూర్యవంశీ బద్దలు కొట్టడం విశేషం. సూర్యవంశీ అవుటైన తర్వాత కూడా రాజస్థాన్ దూకుడు ఏమాత్రం తగ్గలేదు. వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ తనదైన శైలిలో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 21 బంతుల్లోనే 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 50 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (29), కెప్టెన్ రియాన్ పరాగ్ (26) కూడా తమ వంతు సహకారం అందించారు.

చివర్లో రవీంద్ర జడేజా (12 నాటౌట్) అజేయంగా నిలిచాడు. సన్‌రైజర్స్ బౌలర్లు ఈ మ్యాచ్‌లో పూర్తిగా తేలిపోయారు. కెప్టెన్ పాట్ కమిన్స్ తన 4 ఓవర్లలో వికెట్ తీయకుండా ఏకంగా 64 పరుగులు సమర్పించుకున్నాడు. ప్రఫుల్ హింగే 54 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టినప్పటికీ, పరుగుల వరదను ఆపలేకపోయాడు. నితీష్ కుమార్ రెడ్డి (2 ఓవర్లలో 12 పరుగులు) ఒక్కడే కాస్త పొదుపుగా బౌలింగ్ చేశాడు.

**స్కోర్ బోర్డు...**

రాజస్తాన్ రాయల్స్ : జైస్వాల్ (సి)అభిషేక్ శర్మ (బి)శివాంగ్ కుమార్ 29, వైభవ్ సూర్యవంశీ (సి)రవిచంద్రన్ (బి)ప్రఫుల్ హింజే 97, ధృవ్ జురెల్ (సి)నితీశ్ రెడ్డి (బి)ప్రఫుల్ హింజే 50, రియాన్ పరాగ్ (సి)క్లాసెన్ (బి)ప్రఫుల్ హింజే 26, ఫెర్రీరా (రనౌట్) శివాంగ్ కుమార్/ఇషాన్ కిషన్ 12, శనక (సి)అభిషేక్ శర్మ (బి)ఈషన్ మలింగ 5, జడేజా (నాటౌట్) 12, ఆర్చర్ (సి)అభిషేక్ (బి)నితీశ్ కుమార్ 4, బర్గర్ (రనౌట్) ఈషన్ మలింగ/ఇషాన్ కిషన్ 1, సుశాంత్ మిశ్రా (నాటౌట్) 1, అదనం 6. (20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి) 243 పరుగులు.

**వికెట్ల పతనం:**
1/125, 2/137, 3/192, 4/207, 5/214, 6/234, 7/238, 8/240

బౌలింగ్: పాట్ కమిన్స్ 4-0-64-0, ఈషన్ మలింగ 4-0-40-1, సకీబ్ హుసైన్ 4-0-52-0, ప్రఫుల్ హింజే 4-0-54-3, శివాంగ్ కుమార్ 2-0-19-1, నితీశ్ కుమార్ 2-0-12-1.



## కాసేపు అదృశ్యమైన హార్దిక్ పాండ్యా ఇన్‌స్టా ఖాతా

ప్రొఫైల్ కోసం వెతికితే 'యూజర్ నాట్ ఫౌండ్' అనే సందేశం
'ఈ ప్రొఫైల్ ప్రైవేట్', 'సమ్‌థింగ్ వెంట్ రాంగ్' అంటూ మెసేజ్
చర్చనీయాంశంగా మారిన పాండ్యా ఇన్‌స్టా ఖాతా అదృశ్యం

భారత ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ సారథి హార్దిక్ పాండ్యా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ఈరోజు కొద్దిసేపు అదృశ్యమై, కొన్ని గంటల తర్వాత తిరిగి ప్రత్యక్షమవడంతో అభిమానులు గందరగోళానికి గురయ్యారు. పాండ్యా ప్రొఫైల్ కోసం వెతికినప్పుడు మొదటగా 'యూజర్ నాట్ ఫౌండ్' అనే సందేశం కనిపించింది, అంతేకాకుండా ఆ ఖాతాలో పోస్టులు గానీ, ప్రొఫైల్ చిత్రం గానీ లేవు. మరికొంతమంది వినియోగదారులకు 'ఈ ప్రొఫైల్ ప్రైవేట్', 'సమ్‌థింగ్ వెంట్ రాంగ్' వంటి మెసేజ్ కనిపించింది.

దీంతో, పాండ్యా తన ఖాతాను తొలగించాడా లేదా తాత్కాలికంగా ఆపివేశాడా అనే దానిపై సామాజిక మాధ్యమంలో చర్చ జరిగింది. చివరికి ఆ ఖాతా పునరుద్ధరించబడినప్పటికీ, ఈ ఆకస్మిక అదృశ్యంపై పాండ్యా ఎలాంటి వివరణ ఇవ్వలేదు. పాండ్యా సోషల్ మీడియా ఖాతా చర్చనీయాంశం కావడం ఇదే మొదటిసారి కాదు. మే 11వ తేదీన అతడి సోషల్ మీడియా యాక్టివిటీ దుమారం రేపింది.

పాండ్యా ముంబై ఇండియన్స్‌కు సంబంధించిన కొన్ని పోస్టులను తొలగించాడని, జట్టును అన్-ఫాలో చేశాడని ప్రచారం జరిగింది. కానీ కాసేపటికి అంతా సద్దుమణిగింది. దీంతో అదంతా సోషల్ మీడియాలో ఎర్రర్ కారణంగా అలా జరిగిందని భావించారు. ఇప్పుడు మరోసారి అలాంటి పరిస్థితి ఎదురు కావడం గమనార్హం. ఐపీఎల్ ప్రస్తుత సీజన్‌లో పాండ్యా నేతృత్వంలో ముంబై ఇండియన్స్ పేలవ ప్రదర్శన చేసింది. కనీసం ప్లేఆఫ్స్‌కు కూడా చేరలేదు. పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో నిలిచింది.


# అట్టహాసంగా మహానాడు - 2026 ప్రారంభం

- క్లస్టర్ల వారీగా భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు
- ఎన్టీఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా మహానాడు వేడుకలు
- వర్చువల్ మహానాడుకు భారీ ఎల్ఈడి స్క్రీన్లు
- పార్టీ తీర్మానాలపై ఆసక్తిగా వీక్షణ
- "దేశం ఔరా అనేలా.. తెలుగు జాతి మురిసేలా" నినాదాలతో మార్మోగిన సభా ప్రాంగణాలు





**నాయుడుపేట- సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక "పసుపు పండుగ మహానాడు -- 2026" కార్యక్రమం సూళ్లూరుపేట నియోజకవర్గ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. క్లస్టర్ల వారీగా నిర్వహిస్తున్న మహానాడు సమావేశాలు పసుపు పండుగను తలపిస్తున్నాయి. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహానాడు కార్యక్రమాలకు ప్రజలు, మహిళలు, యువత, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. రాష్ట్రస్థాయి మహానాడును వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో క్లస్టర్ల వారీగా ప్రత్యేక ఏర్పాట్లు చేసి భారీ ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేశారు. పార్టీ తీర్మానాలు, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చర్చలను కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించారు. మహానాడు ప్రారంభోత్సవంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ పూల మాలలు వేసి నివాళు లర్పించారు. "ఎన్టీఆర్ ఆశయాల సాధనే మా ధ్యేయం" అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నాయుడుపేట పట్టణ, రూరల్



క్లస్టర్లకు సంబంధించిన మహానాడు కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ, రూరల్ అధ్యక్షులు కె. అశోక్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు కార్యక్రమాలను సమన్వయం చేశారు. తెల్లవారుజాము నుంచే కార్యకర్తలు సభా ప్రాంగణాలకు చేరుకొని ఉత్సాహంగా పాల్గొన్నారు.

**సూళ్లూరుపేటలో భారీ ర్యాలీ -- ప్రత్యేక ఆకర్షణ**



సూళ్లూరుపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ వినాయకస్వామి దేవాలయం నుండి ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు భారీగా నిర్వహించిన నడక కార్యక్రమంలో మహిళలు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పసుపు కండువాలు ధరించి కార్యకర్తలు నినాదాలు చేస్తూ పట్టణమంతా సందడి చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్లమాల రామిరెడ్డి, పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, గూడూరు ప్రభావతమ్మ, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నానబాల సుబ్బారావు, చిట్టేటి చెంచయ్య, బిరదవాడ నారాయణ, మల్లాం రవికుమార్, పల్లేటి రమణయ్య, అవధానం సుధీర్, గూడూరు సుధీర్ రెడ్డి, నిత్య కృష్ణారెడ్డి, పోట్లపూడి రాజేష్, కాపులూరు చక్రపాణి, సుంకర కృష్ణయ్య, పలుకూరు ముత్యాలయ్య, జివిఆర్ నాయుడు, పరసా రాజా, జువ్వలపాటి మస్తాన్, బల్లి ముత్యాలయ్య, మొండెం బాబు, వినుకొండ ధనంజయ, ఆకుల కుబేరు మణి, ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, చేవూరు చెంగయ్య, వాకిరి వెంకటేశ్వర్లు, ముసునూరు కమలాకర్, దారా అంకయ్య, చెందేటి సుజాత, చిట్టేటి రేవతి, బందీల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**పెళ్లకూరులో...** పెళ్లకూరు మండలంలో చాగణం లలితమ్మ





భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ప్రాంగణంలో నిర్వహించిన మహానాడు సభలో మహిళల పాల్గొనడం ప్రత్యేకంగా కనిపించింది. పెళ్లకూరు మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని మహానాడును విజయవంతం చేశారు. చైతన్య కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, సెంచు కృష్ణ యాదవ్, మురళి రెడ్డి, నాగేందర్ రెడ్డి, లోకేష్ నాయుడు, రాకేష్ రెడ్డి, పాలయ్య, కన్నలి వాసు, రవి, పరుశు రాం, సుబ్రహ్మణ్యం, హరినాయుడు, చెమ్మేటి రమణయ్య, మస్తాన్ రెడ్డి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పెళ్లకూరు మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు చైతన్య కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, సంచి కృష్ణయ్య యాదవ్, మురళి రెడ్డి, నాగేందర్ రెడ్డి, కందమూడి శివకుమార్, లోకేష్ నాయుడు, రాకేష్ రెడ్డి, ఒట్టి కుండల శేఖర్ నాయుడు, బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి, మాధవరెడ్డి, నరేంద్ర, పోలయ్య, కన్నలి వాసు, యాగాని బెన్నీ ,రవి, పరుశురాం, సుబ్రహ్మణ్యం, హరినాయుడు, చెంబెడు రమణయ్య, మస్తాన్ రెడ్డి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహానాడు కార్యక్రమం ద్వారా పెళ్లకూరు మండలంలో టిడిపి శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొనగా, పార్టీ ఐక్యత, కార్యకర్తల సమన్వయం స్పష్టంగా కనిపించిందని నాయకులు పేర్కొన్నారు.

**లింగాలలో..** లింగాల మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా



కొనసాగుతోంది. మే 27, 28 తేదీల్లో క్లస్టర్ల వారీగా నిర్వహిస్తున్న మహానాడు సమావేశాలు పసుపు పండుగను తలపిస్తున్నాయి. పసుపు జెండాలతో కళకళలాడిన సభా ప్రాంగణాలు, భారీ ఫ్లెక్సీలు, పార్టీ నినాదాలు, నాయకుల సందేశాలతో నియోజకవర్గ మంతా రాజకీయ ఉత్సాహంతో మార్మోగుతోంది. ఈ కార్యక్రమాల్లో ముందుగా మహానాడు ప్రారంభోత్సవంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. "ఎన్టీఆర్ ఆశయాల సాధనే మా ధ్యేయం" అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. లింగాల మండలం దొండ్ల వాగు గ్రామంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ సంజీవ రెడ్డి, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి క్లస్టర్ 2 లింగాల మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డిజిటల్లింగాలలో వీక్షించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి వీక్షించారు.

**తొండూరులో..** తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి పెట్రోల్ బంక్ వద్ద జరిగిన క్లస్టర్ 7 తొండూరు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డిజిటల్ మహనడును వీక్షించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి



వీక్షించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆయా మండల టిడిపి కార్యకర్తలు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

**వేంపల్లెలో...** వేంపల్లె మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా





కొనసాగుతోంది. మే 27, 28 తేదీల్లో క్లస్టర్ల వారీగా నిర్వహిస్తున్న మహానాడు సమావేశాలు పసుపు పండుగను తలపిస్తున్నాయి. ఈ కార్యక్రమాల్లో ముందుగామహానాడు ప్రారంభోత్సవంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. "ఎన్టీఆర్ ఆశయాల సాధనే మా ధ్యేయం" అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం వేంపల్లె తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని మండల టీడీపీ ఇంచార్జ్ రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ రాముని రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ ఎం డి షబ్బీర్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బ్రహ్మంగారిమఠంలో...** బ్రహ్మంగారిమఠంలోని స్థానిక తెలుగు





దేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటగా పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి నాయకులు కార్యకర్తలు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు. మహానాడు పార్టీకి దిశా నిర్దేశం చేసే వ్యక్తి ఎంత ముఖ్య మైన వేదిక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయాన్ని పార్టీ జెండాలు, బ్యానర్లు తో నాయకుల చిత్రాలతో సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, టిడిపి అబ్జర్వర్ నరసింహులు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కాణాల మల్లికార్జున రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సాంబశివారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పోలిరెడ్డి ,ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి, పూజా శివయ్య యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**చెన్నూరులో...**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మక వార్షిక మహాసభ మహానాడు--2026 సందర్భంగా బుధవారం చెన్నూరులోని గోసుల కళ్యాణ మండపంలో నిర్వహించిన వర్చువల్ మహానాడు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాష్ట్ర స్థాయి మహానాడు సభలను వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం








చేయగా, టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని నాయకులు, కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించి ఆలకించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి ఆదేశాల మేరకు చెన్నూరులో వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. గోసుల కళ్యాణ మండపాన్ని రెండు క్లస్టర్లుగా విభజించి రెండు భారీ డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేయడంతో పెద్ద సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు సౌకర్యవంతంగా కార్యక్రమాన్ని వీక్షించారు.

ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కల్లూరు భాస్కర్ రెడ్డి, ఇందిరెడ్డి శివారెడ్డి, పొట్టిపాటి రాణా ప్రతాపరెడ్డి, గాజులపల్లె రామకోటి రెడ్డి, తాడిగొట్ల వెంకట సుబ్బారెడ్డి (బుజ్జన్న), గుమ్మల్ల మల్లికార్జున రెడ్డి, ముండ్ల శ్రీనివాసులు రెడ్డి, కుంచం రామకృష్ణారెడ్డి, పెదబల్లె ప్రతాపరెడ్డి, ఆకుల చలపతి, మన్నూరు అక్బర్, షబ్బీర్, గౌస్ పీర్, ఖాజా హుస్సేన్, పవన్ రెడ్డి, కల్లూరు ఓబుల్ రెడ్డి, పాలగిరి సుదర్శన్ రెడ్డి, బడిగింజల మురళి, యామల మణికంఠ, వేల్పుల సుబ్రహ్మణ్యం సుబ్బారెడ్డి ఉదయగిరి సుబ్బరాయుడు తదితర



నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఉరవకొండలో..** ఉరవకొండ మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహానాడు-2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మంగళగిరి వేదికగా జరుగుతున్న ఈ పసుపు పండుగ మహానాడు వేడుకలను ఉరవకొండ నియోజకవర్గంలో క్లస్టర్ల వారీగా ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీన్ల ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వీక్షించారు.



## ఆకట్టుకున్న సీఎం చంద్రబాబు, మంత్రి పయ్యావుల ప్రసంగాలు

ఈ సందర్భంగా మంగళగిరి మహానాడు సభ నుండి ప్రత్యక్ష ప్రసారమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం, ఉరవకొండ శాసనసభ్యులు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రసంగాలను మండలంలోని కార్యకర్తలు, తెలుగు తమ్ముళ్లు ఎంతో ఆసక్తిగా తిలకించారు. సీఎం చంద్రబాబు నాయుడు సంక్షేమ, అభివృద్ధి ప్రణాళికలు మంత్రి పయ్యావుల కేశవ్ ఉత్తేజపూరిత మాటలు కార్యకర్తల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. మహానాడు పండుగ వాతావరణంలో ఉరవకొండ టీడీపీ శ్రేణులు సరికొత్త జోష్‌తో ముందడుగు వేస్తున్నాయి.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )